


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 244 | గురువారం | 21 మే 2026 | పేజీలు 8 | వెల : 05


## పేదలకు ఉచిత వైద్యం తప్పనిసరి..

- ప్రైవేట్ ఆసుపత్రులకు సుప్రీంకోర్టు గట్టి హెచ్చరిక!
- సామాన్యులకు వైద్యం అందని ద్రాక్ష కావొద్దని గట్టిగా చెప్పిన న్యాయస్థానం..
- ప్రభుత్వ రాయితీలు, తక్కువ ధరల భూములపై నిర్మించిన ప్రైవేట్ ఆసుపత్రులు పేద రోగులకు ఉచిత సేవలు అందించాల్సిందేనని స్పష్టం
- గతంలో ఇచ్చిన తీర్పులను బేఖాతరు చేస్తున్న యాజమాన్యాలపై కోర్టు తీవ్ర అసహనం
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



## నకిలీ సోషల్ మీడియా అకౌంట్స్‌పై ఉక్కుపాదం

- నీట్ పరీక్షకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు
- కేంద్ర భద్రతా, నిఘా సంస్థలతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం
- పరీక్షను సురక్షితంగా, పటిష్టంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అప్రమత్తతను పెంచాలి
- పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి



## హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ ప్రారంభం

ఏపీలో టూరిజంకు ఉజ్వల భవిష్యత్

టెంపుల్ టూరిజమ్, డెస్టినేషన్ వెడ్డింగ్ లకు ప్రాధాన్యత



**అమరావతి**

రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి స్టేక్ హోల్డర్స్ అందరూ సహకరించాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖామాత్యులు కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. ఏపీ సచివాలయంలోని రెండవ బ్లాక్ లోని సమావేశమందిరంలో టూరిజం అభివద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ వర్చువల్ సమావేశంను బుధవారం నిర్వహించారు. ముందుగా హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ పోస్టర్ ను మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖాధికారులు లాంచనంగా ప్రారంభించారు. ఈ సంరద్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ యుద్ధ వాతావరణ నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ పిలుపులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పరుగులు - మిగతా3లో



## ఆర్థిక తుపాను రాబోతుంది

- మహనీయుల విగ్రహాల ముందు తలలు వంచడం పెద్ద ఫ్యాషన్‌గా మారింది
- మహనీయులను స్మరించుకుంటున్నామే తప్ప, వారు నమ్మిన సిద్ధాంతాలను సరిగ్గా కాపాడుకోలేకపోతున్నామని రాహుల్ వ్యాఖ్య
- రాబోయే రోజుల్లో రైతులకు ఎరువులు కూడా దొరకని పరిస్థితి రానుంది
- రానున్న కొద్ది నెలల్లో ద్రవ్యోల్బణం ఎక్కడికి చేరుతుందో. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పుధాన్యాలు, బియ్యం ధరలు ఎక్కడికి చేరుతాయో మీరే చూడండి

## గుర్తుకొస్తున్నాయి.. గుర్తుకొస్తున్నాయి



- చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న సీఎం చంద్రబాబు
- కుప్పంలో గంగమ్మ జాతరకు వెళ్లి వస్తూ తాటి ముంజులు తిన్న సీఎం దంపతులు

**కుప్పం**

కుప్పంలో ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సీఎం దంపతులకు పూర్ణ కుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. సంప్రదాయ పద్ధతుల్లో ప్రసన్న తిరుపతి - మిగతా3లో






## హస్త కళారూపాలు.. వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ



### లేపాక్షి షో రూమ్ లకు నూతన హంగులు

### ఏపీహెచ్డీసీ అధికారులతో సమీక్షలో మంత్రి సవిత

**అమరావతి**

లేపాక్షి షో రూమ్ లను అభివద్ధి చేయడంతో పాటు ఈ కామర్స్, సోషల్ మీడియా వేదికగా కళారూపాలను నేరుగా వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత - మిగతా3లో

# వైసీసీలో కాపు నేతల యాక్టివ్

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత వాతావరణం కనిపిస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉండగా పదవులు, ఆర్థికంగా లాభ పొందిన వారిలో రెడ్డి సామాజిక వర్గం నేతలు అధికం. కానీ ఇప్పుడు ఆ పార్టీకి ఓటమి ఎదురైన తర్వాత పూర్తిగా సామాజిక వర్గం నేతలు సైలెంట్ అయ్యారు. జగన్ ఎంతవరకు కాపు నేతలతో రాజకీయం చేస్తున్నారు. తమ వారిని మాత్రం రక్షించుకునే పనిలో ఉన్నారు. ఈ రాజకీయం తెలియక వైసీపీలో కాపు నేతలు జగన్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ప్రయోజనాలు రెడ్డి సామాజిక వర్గం నేతల వైతే.. కేసులతోపాటు వివాదాస్పద ముద్ర కాపు నేతలకు దక్కుతోంది. ఇది ఎంత మాత్రం కాపు నేతలు గ్రహించడం లేదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో..వైసీపీ ప్రభుత్వంలో సకల శాఖామంత్రిగా ఉండేవారు సజ్జల రామకృష్ణారెడ్డి. రాజ్యసభ సభ్యుడితో పాటు టీటీడీ చైర్మన్ పదవి అనుభవించారు వైవి సుబ్బారెడ్డి. ఉత్తరాంధ్రకు సమన్వయకర్తగా ఉంటూ.. బాగానే వెనకేసుకున్నారు విజయసాయిరెడ్డి. అమరావతి పై విషం కక్కుతూ అడుగడుగునా అడ్డుకున్నారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. రాయలసీమను తన కనుసైగతో శాసించారు పుంగనూరు పెద్దిరెడ్డి. తాడిపత్రిలో సవాల్ చేస్తూ నిలిచారు కేతిరెడ్డి పెద్దారెడ్డి. గుడ్ మార్నింగ్ ధర్మవరం అంటూ హడావిడి చేసేవారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. లిక్కర్ స్కాంతో ఎంతో కొంత వెనుకేసుకున్నారు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఇలా చెప్పుకుంటూ పోతే రెడ్డి సామాజిక వర్గమే సింహభాగం లబ్ది పొందింది. అయితే ఇప్పుడు ఓటమి ఎదురు కావడంతో వారంతా సైలెంట్ అయ్యారు.రెడ్డి సామాజిక వర్గం వెళ్లిపోవడంతో కాపు సామాజిక వర్గంతో రాజకీయం చేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇది గ్రహించక కాపు నేతలు రెచ్చిపోతున్నారు. అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్,బొత్స సత్యనారాయణ లాంటి వారితో రాజకీయాలు చేస్తున్నారు. మధ్యలో విడదల రజిని, జోగి రమేష్ లాంటి వారితో మాట్లాడిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయిస్తున్నారు. వీరు సైతం జగన్ ఎంత చెబితే అంతా అన్నట్టు వ్యవహరిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని, పదవులను, ఆర్థిక ప్రయోజనాలను పంచుకున్న వారు మాత్రం ఇటువైపు చూడడం లేదు. అయితే ఇందులో జగన్ కుల ప్రయోజనం ఉంది. అది గ్రహించలేకపోతున్నారు వైసీపీలో ఉన్న కాపు నేతలు. తాము బాధితులుగా జగన్ చేతిలో మారిన వారు.. కాపులు అన్యాయానికి గురైపోతున్నారు అంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇది ఎంత మాత్రం మంచిది కాదు.

గెలుపు ధీమా...

ఏపీలో తప్పకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా భావిస్తోంది.. అయితే అది ఎలా? ఆ పార్టీకి తెలియాలి. ఎందుకంటే ఆ పార్టీ ప్రజా పోరాటాలు చేయడం లేదు. శాసనసభకు వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం



కోసం పోరాటం చేయడం లేదు. గట్టిగా ప్రశ్నించడం లేదు కూడా. పోనీ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపుతున్నారా అంటే అదీ లేదు. నిన్న పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేశారు. కానీ చాలా నియోజకవర్గాల్లో అసలు ఈ ఆందోళన కార్యక్రమాలు కనిపించలేదు. పెద్ద పెద్ద నేతలు అంతా ముఖం చాటేసారు. అయినా సరే అధికారంలోకి వచ్చేస్తాం అన్న ప్రకటనలు మాత్రం విపరీతంగా వినిపిస్తున్నాయి. అసలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రస్థానం పరిశీలిస్తే 2014 నుంచి 2019 మధ్య ఓకే.. 2019లో అధికారంలోకి వచ్చాక 2024 ఎన్నికలను టార్గెట్ చేసుకొని సంక్షేమ పథకాలను విచ్చలవిడిగా అమలు చేసేసింది. అభివృద్ధిని వదిలేయడంతో ప్రజలు దానిని ఒక నిర్లక్ష్యంగా గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించారు. ప్రజలు ఎలా భావించి కూటమికి అధికారం కట్టబెట్టారో.. అదే మాదిరిగా పాలన సాగుతోంది.ఒకవైపు కూటమిపాలనను పరిశీలిద్దాం. అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతోంది. దానిపై విషం చిమ్ముతుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ. ఇంకోవైపు పోలవరం నిర్మాణం జరుగుతోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఉత్తరాంధ్ర ఐటీ హబ్ గా మారుతుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు రాయలసీమకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. తయారీ రంగ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. రాష్ట్రం లో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి. అదే సమయంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారుల వేటనిషేధ భృతి, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్.. ఇలా ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ప్రజల్లో సంతృప్తి శాతం కనిపిస్తోంది. గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోంది. ఇన్ని జరిగాక కూడా తాము అధికారంలోకి వచ్చేస్తాం అంటూ పగటి కలలు కంటోంది వైయస్సార్ కాంగ్రెస్.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభకు వెళ్లడం లేదు. ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం కోల్పోయారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల మధ్యకు రావడం లేదు. వస్తేగిస్తే ఆ పార్టీ నేతల అరెస్టు సమయంలో పరామర్శలకు వస్తున్నారు. ప్రజా పోరాటాల్లో పాల్గొనడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పై ఉన్న కోపంతో అమరావతిని పడకేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను అస్తవ్యస్తం చేశారు. అభివృద్ధి లేకుండా సంక్షేమ పథకాలతో మరోసారి అధికారంలోకి రావాలని భావించారు. అది మొన్నటి ఎన్నికల్లో వికటించిన ఆయన గుర్తించలేకపోయారు. ఇప్పటికీ అదే ధోరణితో ముందుకు వెళు_న్నారు. అయినా అధికారం వచ్చేస్తుంది అంటూ ధీమాతో ఉన్నారు. అది ఎంత మాత్రం తగదు కూడా..

# విశాఖ తూర్పులో టీడీపీ మార్క్ మార్పు

**విశాఖపట్టణం :** విశాఖ జిల్లా ఏర్పడిన తరువాత స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళ పాటు ఎన్నికలు జరిగాక వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అతి కొద్ది మంది నేతలలో ఆయన కూడా ఒకరుగా ఉన్నారు.విశాఖ తూర్పు నియోజకవర్గం 2009లో ఏర్పాటు అయిన దగ్గర నుంచి వరసబెట్టి టీడీపీ గెలుస్తూ వస్తోంది. ఇప్పటికి నాలుగు సార్లు ఎన్నికలు జరిగితే అన్ని సార్లూ టీడీపీ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యేగా వెలగపూడి రామక్రిష్ణబాబు ఉన్నారు. ఆయన ఈసారితో ఏకంగా 20 ఏళ్ళ పాటు ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని పాలించిన నేతగా రికార్డు క్రియేట్ చేస్తున్నారు. విశాఖ జిల్లా ఏర్పడిన తరువాత స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళ పాటు ఎన్నికలు జరిగాక వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అతి కొద్ది మంది నేతలలో ఆయన కూడా ఒకరుగా ఉన్నారు. అయితే ఆయనకు సామాజిక సమీకరణల కారణంగా మంత్రి పదవి అయితే దక్కలేదు. మరో వైపు చూస్తే ఆయన తన వారసుడిని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉంచారు. ఇదిలా ఉంటే ఈ మధ్య జరిగిన జిల్లా పార్టీ ఎమ్మెల్యేల సమీక్షా సమావేశంలో అధినేత చంద్రబాబు తూర్పు నియోజకవర్గాన్ని ఉద్దేశించి కొన్ని కీలకమైన కామెంట్స్ చేశారు. అవి ఇపుడు పార్టీలోనూ రాజకీయంగానూ చర్చగా ఉన్నాయని అంటున్నారు. వెలగపూడికి ఓపిక తగ్గింది అంటూ అధినాయకత్వం కామెంట్స్ చేసింది అని ప్రచారం సాగుతోంది. దాంతో పాటుగా తూర్పులో బలంగా ఉన్న సామాజిక వర్గం యాదవులను కూడా కలుపుకుని పోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది. దాంతో తూర్పు మీద హైకమాండ్ ఫుల్ ఫోకస్ పెట్టిందని అర్ధం అవుతోంది అని అంటున్నారు. ఈ మధ్య టీడీపీ రాష్ట్ర జాతీయ కమిటీల నియామకంలో తూర్పు నియోజకవర్గం నుంచి వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కి కీలక పదవి దక్కింది. అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న సీనియర్ నేత వెలగపూడికి అయితే ఏ పదవీ ఇవ్వలేదు. ఆయన వారసుడు కుమారుడు అయిన యువ నేతకు కూడా స్థానం కల్పించలేదు. దాంతో తూర్పు లో మార్పు



ఖాయమా అన్న చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. ఇక ప్రణవ్ గోపాల్ అయితే మంత్రి నారా లోకేష్ టీం లో ఉన్నారని అంటున్నారు. అందుకే ఆయనకు ఎంతో ప్రతిష్టాత్మకమైన వీఎంఆర్డీఏ చైర్మన్ పదవిని కట్టబెట్టడమే కాకుండా మరోసారి కూడా పొడిగించి కొనసాగిస్తున్నారు అని గుర్తు చేస్తున్నారు. ఇపుడు పార్టీలో కూడా కీలకం చేస్తున్నారు అంటే వచ్చే ఎన్నికల్లో తూర్పు అసెంబ్లీ నుంచి ఆయనని పోటీ చేయిస్తారా అన్న చర్చ సాగుతోంది.మరో వైపు తూర్పులో అత్యధిక శాతం బీసీలు ఉన్నారు. వారంతా తమకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలని కోరుతున్నారు. యాదవ సామాజిక వర్గం అయితే గాజువాకతో పాటు తూర్పు కూడా ఇవ్వాలని అపుడే సమ న్యాయం అవుతుందని వాదిస్తోంది. దాంతోనే యాదవులను కూడా కలుపుకుని పోవాలని హైకమాండ్ సూచించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఒకవేళ సామాజిక సమీకరణలను పరిగణనలోకి తీసుకుంటే యాదవుల నుంచి కూడా సమర్ధులైన నాయకులు టీడీపీకి ఉన్నారని గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద చూస్తే 2029 లో సీట్లు కనుక పెరగకపోతే మాత్రం టీడీపీలో భారీ మార్పు ఉంటుందని అంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న వెలగపూడి హవా సాగుతున్నప్పటికీ పార్టీదే అంతిమ నిర్ణయం కాబట్టి ఏమి జరుగుతుందో చూడాల్సి ఉందని అంటున్నారు.

## జెన్ జీ కోసం పాపులేషన్ పాలసీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన పాపులేషన్ పాలసీ ఇప్పుడు దేశవ్యాప్త చర్చకు, విమర్శలకు కేంద్రబిందువుగా మారింది. జనాభా నియంత్రణ నుంచి జనాభా పెంపు వైపు ఆయన తీసుకున్న ఈ యూ-టర్న్ వెనుక బలమైన ఆర్థిక కారణాలు ఉన్నప్పటికీ, సామాజికంగా మాత్రం అది తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. రాజకీయంగా తక్షణ లాభం లేని, పైగా వివాదాస్పదమైన ఈ అంశాన్ని ఆయన పదే పదే ప్రస్తావిస్తూ విమర్శలకు గురవుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జననాల రేటు ప్రమాదకరంగా పడిపోతోందని, ఇదే కొనసాగితే భవిష్యత్తులో పనిచేసే యువత కరువై, రాష్ట్రం వృద్ధాశ్రమంగా మారుతుందన్నది ఆయన ప్రధాన ఆందోళన. జపాన్, దక్షిణ కొరియా, చైనా వంటి దేశాలు ఇప్పుడు ఎదుర్కొంటున్న జనాభా సంక్షోభాన్ని ఉదాహరణగా చూపుతూ ఆయన మేల్కొలుపు పలుకుతున్నారు. అయితే, ఈ పిలుపునకు రాజకీయ వర్గాల నుంచి కంటే సామాజిక వర్గాల నుంచే గట్టి సెగ తగులుతోంది.చంద్రబాబు ప్రతిపాదించిన నగదు ప్రోత్సాహకాలు 3వ బిడ్డకు రూ.30 వేలు, 4వ బిడ్డకు రూ.40 వేలు ఫెమినిస్టులు , మహిళా సంఘాలు నిప్పులు చెరుగుతున్నాయి. కేవలం డబ్బు ఆశ చూపి మహిళల శరీరాలను జనాభా ఉత్పత్తి యంత్రాలు గా మార్చాలని చూడటం అప్రజాస్వామికమని వారు వాదిస్తున్నారు. పిల్లల్ని కనాలా వద్దా అన్నది దంపతుల వ్యక్తిగత నిర్ణయమని, అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం సరైనది కాదని మండిపడుతున్నారు. ముఖ్యంగా గర్భధారణ, ప్రసవం వల్ల మహిళల ఆరోగ్యంపై పడే ప్రభావాన్ని ఆర్థిక ప్రోత్సాహకాలతో తూచలేమని వారు స్పష్టం చేస్తున్నారు.నేటి తరం యువ దంపతులు పిల్లల విషయంలో చాలా భిన్నంగా ఆలోచిస్తున్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఆకాశాన్నంటుతున్న విద్యా, వైద్య ఖర్చుల దృష్ట్యా ఒకరిని పెంచడమే భారంగా భావిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.30 వేలు ఒక నెల పాలకు, డైపర్లకు కూడా సరిపోవు.. మరి ఆ బిడ్డ 20 ఏళ్లు పెరిగి పెద్దయ్యే వరకు అయ్యే లక్షల రూపాయల ఖర్చు ఎవరు భరిస్తారు అన్నది సామాన్యుల నుంచి వస్తున్న సూటి ప్రశ్న. ఈ ఆర్థిక వాస్తవాలను విస్మరించి కేవలం జనాభా సంతులనం కోసం పిల్లల్ని కనమనడం క్షేత్రస్థాయిలో ట్రోలింగ్‌కు దారితీస్తోంది.రాజకీయ నాయకులు సాధారణంగా తక్షణ ఓట్లు రాల్చే పథకాల గురించి మాట్లాడతారు. కానీ చంద్రబాబు ప్రతిపాదించిన ఈ జనాభా విధానం వల్ల ఆయనకు వచ్చే తక్షణ రాజకీయ లాభం సున్నా. పైగా, ఇది తీవ్రమైన విమర్శలకు, ట్రోలింగ్‌కు దారితీస్తోంది. అయినప్పటికీ ఆయన వెనక్కి తగ్గడం లేదు. చంద్రబాబు వాదనను బలపరిచే వారు కూడా లేకపోలేదు. యువత లేని దేశం మనుగడ సాగించలేదు అన్నది ఆర్థిక నిపుణుల మాట. ఒకప్పుడు జనాభాను భారంగా చూసిన మనం, ఇప్పుడు డెమోగ్రాఫిక్ డివిడెండ్ గురించి మాట్లాడుకుంటున్నాం. చంద్రబాబు సూచనలు ఈరోజు వినడానికి వింతగా ఉన్నా, మరో రెండు దశాబ్దాల తర్వాత అప్పుడు పుట్టిన పిల్లలు లేకపోతే రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీస్తుందన్నది ఆయన సిద్ధాంతం.

## హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

పెట్టించడానికి పర్యాటక శాఖ పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో పర్యాటకరంగాన్ని అభివద్ధి చేయడానికి ప్రతి ఒక్కరూ తమ సహకారాన్ని అందించాలని మంత్రి తెలిపారు. డెస్టింగ్ వెడ్డింగ్ లను మన రాష్ట్రంలోనే నిర్వహించుకోవాలని సూచించారు. దీంతో విదేశీమారక నిల్వల ను కాపాడుకోవచ్చన్నారు. మన రాష్ట్రంలో గండికోట, అరకు వ్యాలీ, వైజాగ్, కోనసీమ ఇలా ఎన్నో ప్రకతి అందాలతో అలరారే ప్రాంతాలు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రజలను చైతన్యవంతం చేసి పర్యాటక రంగానికి ఊతమిచ్చేందుకు హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమంను ఏడాది పాటు నిర్వహించనున్నామన్నారు. దీంతో ఆయా ప్రాంతాలు పర్యాటకంగా అభివద్ధి చెందటంతో పాటు స్థానిక యువతకు ఉపాధి, హోటళ్లు, స్టే హోమ్ లు, రవాణా రంగాల వారికి అధిక ఆదాయం లభిస్తుందని వివరించారు. పర్యాటకులకు అద్భుతమైన జ్ఞాపకంగా మిగిల్చే విధంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దుతామన్నారు. ఎయిర్ పోర్ట్ టూ ఎయిర్ పోర్ట్ ప్యాకేజీలు కూడా పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తసుకుంటు న్నామన్నారు. పర్యాటకంగా ఏపీ నిలస్తుందనటానికి నిదర్శనమే ఈ ఏడాది టూరిజం ప్రోమోషన్ సిటిగా అవార్డు అందుకోనున్నామని, వచ్చే నెల 4న ఈ అవార్డు అందుకోనున్నామని, ఇది గర్వకారణమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఇన్ చార్జి ఎండీ పద్మావతి, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, ఈడీ శేషగిరిరావు, స్టేక్ హోల్డర్స్ పాల్గొన్నారు.

## ఎరువుల అక్రమాలపై ఉక్కుపాదం

-మొదటిపేజీ తరువాయి

తరలించడం, పరిశ్రమలకు మళ్లించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే డీలర్లు, మధ్యవర్తులు, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల డీలర్లు, గోదాములు, రవాణా కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమిషనర్ మంజీర్ జిలానీకి మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్, అనధికార విక్రయాలు, పరిశ్రమలకు, ఇతర అవసరాలకు ఎరువుల మళ్లింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. 2026--27 సంవత్సరంలో మే 4వ తేదీ నుండి ఇప్పటివరకు వ్యవసాయ శాఖ అమలు విభాగం చేపట్టిన కఠిన చర్యలను మంత్రి వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఎరువుల డీలర్లకు 182 షోకాజ్ నోటీసులు జారీ చేశారు, 80 ఎరువుల లైసెన్సులను సస్పెండ్ చేశారు, 1 ఎరువుల లైసెన్సును రద్దు చేశారు, సెక్షన్ 6--అ కింద 1 కేసు నమోదు చేశారు, రూ.707 లక్షల విలువైన 3372 మెట్రిక్ టన్నుల ఎరువులను నిర్బంధించారు, రూ.5 లక్షల విలువైన 2 మెట్రిక్ టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఎరువులను అక్రమంగా నిల్వ చేయడం, రైతులకు అందకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం, కత్రిమ కొరత సష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఎరువులను పక్కదారి పట్టించినట్లు రుజువైతే సంబంధిత డీలర్ల లైసెన్సులు వెంటనే రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అంతేకాకుండా, ఈ వ్యవహారాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వ్యవసాయ శాఖ అధికారులపైనా విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఒకే జిల్లాలో సంబంధిత అధికారుల పరిధిలో ఎరువుల అమ్మకాల్లో పునరావతంగా అవకతవకలు, నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూస్తే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే సంబంధిత అధికారులను తక్షణమే సస్పెండ్ చేసే అధికారాన్ని జిల్లా జాయింట్ డైరెక్టర్లకు (జేడీలు) అప్పగించినట్లు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని పేర్కొన్నారు. రైతులకు సరైన సమయంలో, సరిపడా పరిమాణంలో నాణ్యమైన ఎరువులు అందేలా జిల్లా వారీగా స్టాక్‌లపై రోజువారీ మానిటరింగ్ నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అక్రమ రవాణా, బ్లాక్ మార్కెట్ నియంత్రణ కోసం విజిలెన్స్ విభాగం, ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బందాల నిఘాను మరింత పెంచుతున్నట్లు తెలిపారు. రైతులను మోసం చేసే వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని, రైతుల ప్రయోజనాల రక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని పేర్కొన్నారు.

### కళారూపాలు..

## వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. హస్త కళాకారులకు 365 రోజుల పాటు ఉపాధి కల్పనే కూటమి లక్ష్యమని స్పష్టం చేశారు. లేపాక్షి షోరూమ్ లు, హస్తకళా రూపాల విక్రయాలపై తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ హస్త్రకాఫ్టస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీహెచ్డీసీ) అధికారులతో బుధవారం మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొని, రాష్ట్రంలో నూతన లేపాక్షి షో రూమ్ ల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న షో రూమ్ లను వినియోగదారులకు ఆకట్టుకునేలా అభివద్ధి చేసే అంశాలపై మంత్రి సవితకు వివరించారు. మరమ్మతులు పూర్తిచేసుకున్న ఢిల్లీ, కాకినాడ లేపాక్షి షో రూమ్ లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మరమ్మతులు పూర్తి చేసుకున్న లేపాక్షి షో రూమ్ లను త్వరగా వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రాజమండ్రి ఎయిర్ పోర్టులో నూతన లేపాక్షి షో రూమ్ ఏర్పాటుకు కేంద్ర విమానయాన శాఖ అంగీకారం తెలిపిందని, త్వరగా ఆ షో రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని లేపాక్షి షో రూమ్ లను నూతన హంగులతో వినియోగదారులకు ఆకట్టుకునేలా అభివద్ధి చేయాలన్నారు. ఈ కామర్స్ ద్వారా హస్త కళారూపాల అమ్మకాలను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియా వేదికను హస్త కళారూపాల విక్రయాలకు అవకాశంగా వాడుకోవాలన్నారు. నేరుగా వినియోగదారుల ఇళ్లకే కళారూపాలను డోర్ డెలివరీ చేసేలా ఈ కామర్స్ వేదికలను వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న హస్త కళాకారులకు ఏడాది పాటు ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు నేతత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా హస్త కళారూపాల అమ్మకాలు పెంచేలా అధికారులు ప్రణాళికలు అమలుచేయాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హస్త్రకాఫ్టస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## గుర్తుకొస్తున్నాయి.. గుర్తుకొస్తున్నాయి

-మొదటిపేజీ తరువాయి

గంగమ్మకు పట్టు వస్త్రాలను, తిరుమల వేంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని సమర్పించిన సీఎం దంపతులు. తిరుపతి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా భువనేశ్వరి. కుప్పంలో ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి దంపతులు తంజమ్మకొట్టాలు వద్ద ఆగారు. కల్లుగీత కార్మికులు తాటిముంజలు తీస్తుండగా కాన్వాయ్‌ను నిలిపి వారి వద్దకు వెళ్లిన సీఎం చంద్రబాబు దంపతులు...ముంజలు తీసి ఇవ్వండి... రుచి చూస్తాం అని అడిగారు. కార్మికులు అందించిన తాజా తాటిముంజలను సీఎం దంపతులు రుచి చూశారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులతో ముఖ్యమంత్రి కాసేపు ఆత్మీయంగా సంభాషించారు. వారి పనితీరు, కుటుంబ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.



## గండి ఛైర్మన్ కు మైనార్టీ నాయకులు సన్మానం.



వేంపల్లె కదిలించే వార్త మే 20

గండి క్షేత్రం ఛైర్మన్ ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన కల్లూరు వెంకట స్వామికి మైనార్టీ నాయకులు శాలువతో ఘనంగా సత్కరించారు. బుధవారం గండి క్షేత్రంలో ఉన్న గండి ఛైర్మన్ కల్లూరు వెంకట స్వామిని టిడిపి మైనార్టీ నేతలు పీరా సాహెబ్, ఫయాజ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే శాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పుణ్య క్షేత్రమైన గండి ఆలయానికి ఇడుపులపాయికు చెందిన టిడిపి నేత కల్లూరు వెంకట స్వామి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చేందుకు సామాన్య కార్యకర్తనైనా వెంకట స్వామికి ఛైర్మెన్ పదవి ఇవ్వడమే నిదర్శనం మైనార్టీ నాయకులు పీరా సాహెబ్, ఫయాజ్ లు అన్నారు. పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి సహకారంతో ఛైర్మన్ పదవి రావడం అభినందనీయం అన్నారు. మతసామరస్యానికి అందరూ కలిసి పాటు పడాలని ఛైర్మన్ వెంకట స్వామి తెలిపారు.

## కళ్ళు పోతున్నాయి. నరకంగా మారిన రాత్రి ప్రయాణం.

**- ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు.**

**- సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు.**




వేంపల్లె కలిగించే వార్త మే 20

రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ఈడి లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండపోతున్నాయికొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి. ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు. గతంలో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదు . ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ఈడి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్దరించాలి. అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కరుణించి కాపాడు హరిహరపుత్ర అయ్యప్ప

**- అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు**

**- ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు**



పులివెందుల కదిలించే వార్త అర్బన్ మే 20

పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచా మృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్ర మాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ కార్యక్రమంలో రైతు సోదరులు పాల్గొనాలి.

**- మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి**

పులివెందుల కదిలించే వార్త మే 20 పులివెందుల మండలంలోని రైతు సోదరులకు తెలియజేయడం ఏమనగా ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు కడపలోని మేడా కన్వెన్షన్ సెంటర్లో మూడు రోజులపాటు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ అధ్యక్షతన రైతు పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమమునకు మండలంలోని రైతు సోదరులు రిజిస్ట్రేషన్ చేసుకుని రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన తెలిపారు . ఈ రైతు పండుగ కార్యక్రమంలో ముఖ్యంగా అగ్రి ఇన్నోవేషన్ మరియు హార్టికల్చర్ ఎక్స్పో 2026 కు సంబంధించి ఆధునిక సాంకేతిక పద్ధతులు అలాగే స్టాల్స్ ప్రదర్శన, డ్రోన్ టెక్నాలజీ, హార్టికల్చర్ మరియు విలువ ఆధారిత పద్ధతులు, ప్రకృతి వ్యవసాయము, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద అత్యాధునిక వ్యవసాయ పరికరాల ప్రదర్శన, అగ్రి ఇన్నోవేషన్ హ్యాకథన్, అగ్రిటెక్ మరియు స్మార్ట్ రైతు సేవలు మొదలగు అన్ని విషయాల గురించి రైతు పండుగ కార్యక్రమంలో తెలుసుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిసాధించే దిశగా రైతులను తీర్చి దిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు కావున రైతు సోదరులు అందరూ రైతు పండుగ కార్యక్రమములో తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు

## ఆంగ్ల అధ్యాపకుడు తుడుము వెంకటరమణ కు పిహెచ్ డి ప్రధానం




కడప మే. 20 కదిలించే వార్త

ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల,కడప ఇంగ్లీష్ శాఖలో అధ్యాపకునిగా పనిచేస్తున్న తుడుము వెంకట రమణ "ది స్టడీ ఆఫ్ ఎకో-పోయెటిక్స్ ఇన్ కాంటెంపరరీ ఇండియన్ పోయెట్స్ ఇన్ ఇంగ్లీష్" అనే పరిశోధనా సిద్ధాంత గ్రంథాన్ని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్‌కు సమర్పించారు. 29, ఏప్రిల్, 2026 తేదీన ప్రొ. రమాదేవి, డీన్ (ఈఎఫ్ఎల్ యూనివర్సిటీ , ఎక్సటర్నల్ ఎక్షామినర్ ) ఆధ్వర్యంలో వైవా-వోస్ పరీక్ష విజయవంతంగా నిర్వహించబడింది. ప్రొ.కె.రాణి రజిత మాధురి, డీన్, ఫాకల్టీ అఫ్ ఆర్ట్స్ , డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ , హైదరాబాద్ పర్యవేక్షణలో సమకాలీన భారత ఆంగ్ల కవులు లక్ష్మి కన్నన్, మమంగ్ దాయ్, కె.వి.రఘుపతి కవిత్వంలో పర్యావరణ అంశాల పై పరిశోధన పూర్తి చేసిన శ్రీ టి వెంకటరమణ కడప జిల్లా చాపాడు మండలం చిన్న గులవలూరు కీ చెందిన వాస్తవ్యులు. వీరికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్.డి.) పట్టాను విశ్వవిద్యాలయం ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించారు.ఈ సందర్భంగా టి. వెంకటరమణ మాట్లాడుతూ కమీషనర్ ఆఫ్ కాలేజి యేట్, విజయవాడ కి తన రిసెర్చ్ సూపర్వైజర్ ప్రొఫెసర్. కె.ఆర్. ఆర్ మాధురి కి, ప్రిన్సిపాల్ డా. రవికుమార్ కు , వైస్ ప్రిన్సిపాల్ డా. రమేష్ కు, స్టాఫ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచితే ఆంధ్రుల నోట్లో మట్టే.

**- తెలంగాణ ప్రభుత్వం అక్రమ సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ ఎడారే.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



వేంపల్లె కదిలించే వార్త మే 20

కృష్ణానదిపై కర్ణాటక రాష్ట్రం 519.60 మీటర్ల ఎత్తులో ఆల్మట్టి డ్యాం ను నిర్మించుకొని 129.72 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. కానీ కర్ణాటక ప్రభుత్వం 524.256 మీటర్ల ఎత్తుకు పెంచి 279.72 టీఎంసీల నీటిని అంటే అదనంగా 150 టిఎంసిల నీటిని నిల్వ చేసుకునే విధంగా రు 87,818 కోట్లతో భూసేకరణ,పునరావాస కల్పనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లె లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎగువ రాష్ట్రమైన కర్ణాటక ఆల్మట్టి ఎత్తి పెంచితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ప్రజల నోళ్లల్లో మట్టి కొట్టడమే అవుతుందని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు.

**కృష్ణా నదిపై తెలంగాణ అక్రమ సాగునీటి ప్రాజెక్టులు.**

**వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ప్రాజెక్టులు.**

1. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90 టీఎంసీలు.
2. డిండి ఎత్తిపోతల పథకం 30 టీఎంసీలు
3. భక్త రామదాసు ప్రాజెక్టు 5.50 టీఎంసీలు
4. మిషన్ భగీరథ 19.60 టిఎంసిలు
5. తుమ్మిళ్ల 5.44 టిఎంసిలు
6. నెట్టెంపాడు సామర్థ్యం పెంపు 3.40 టిఎంసిలు
7. ఎస్ ఎల్ బి సి సామర్థ్యం పెంపు 10.00 టిఎంసిలు
8. కల్వకుర్తి సామర్థ్యం పెంపు 15.00 టీఎంసీలు

**ప్రతిపాదనలో ఉన్న అక్రమ ప్రాజెక్టులు.**

1. పులిచింతల ఎడమ కాలువ నిర్మాణం.
2. సుంకేసుల ఎత్తిపోతల పథకం.
3. సాగర్ టెయిల్ పాండ్ ఎత్తిపోతల పథకం.
4. జోగులాంబ బ్యారేజ్ .
5. భీమా వరద కాలువ.

పై ప్రాజెక్టుల్లో ఏ ప్రాజెక్టుకు కూడా బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు లేవు. కేంద్రజల సంఘం, కృష్ణా నది యాజమాన్య బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేవు. పై ప్రాజెక్టులు పూర్తయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు చుక్క నీరు రాదు. తెలుగు గంగ, గండికోట రిజర్వాయర్ తో సహా గాలేరు నగరి, ఎస్సార్ బీసీ, హంద్రీనీవా,వెలిగొండ,నాగార్జునసాగర్, కృష్ణా డెల్టా ప్రాజెక్టుల కింద కడప,కర్నూలు, అనంతపురం , చిత్తూరు,నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణాజిల్లాలలో 50 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందదు. త్రాగునీటికి కటకట. పరిశ్రమలకు నీరు ఉండదు . జల విద్యుత్ ప్రాజెక్టులకు నీరు ఉండదు . ఆంధ్రప్రదేశ్ థార్ ఎడారి అవుతుంది. ఇంత జరుగుతా ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోమ్ నగరం తగలబడి పోతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కూర్చున్నట్లు ఉలుకు పలుకు లేకుండా ఉండడం శోచనీయం.ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి చట్టపరంగా, న్యాయపరంగా తెలంగాణ అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలని, కర్ణాటక ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని అడ్డుకోవాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్ పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా మెడికల్ స్టోర్ బంద్ సందర్భంగా వేంపల్లె లో మెడికల్ షాపులు మూతవేత.





వేంపల్లె కదిలించే వార్త మే 20

అఖిల భారత కెమిస్టుల సమాఖ్య ఆధ్వర్యంలో వేంపల్లె పట్టణంలో ఆల్ ఇండియా మెడికల్ స్టోర్ బంద్ సందర్భంగా వేంపల్లె పట్టణంలోని మెడికల్ షాపులు మూతవేశారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఆన్‌లైన్ మెడిషన్ విక్రయాలను నిరసిస్తూ వేంపల్లిలో మెడికల్ షాపులు మూసివేశారు. మెడికల్ షాపు యజమానులు నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం వేంపల్లె మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మోహన్ కృష్ణ వినతిపత్రం అందజేశారు.వేంపల్లె కెమిస్ట్ ఱ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సెక్రటరీ రాయవరం సుబ్బు,ఈసీ సభ్యులు సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ ఆన్లైన్లో మెడిసిన్ అమ్మకాలతో యువత డ్రగ్స్ కి బానిసలు అవుతారన్నారు. అక్రమ డిస్కౌంట్లతో ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో నెటుతున్నారని తెలిపారు.నకిలీ మందులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారన్నారు.నకిలీ మందుల అమ్మకాన్ని నివారించాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహించారు.నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న వాటిని అరికట్టడానికి భారత కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ మరియు కడప జిల్లా కెమిస్ట్స్,డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు శాంతియుతంగా బంద్ నిర్వహించినట్లు తెలిపారు.ప్రజలకు అత్యవసర మెడిసిన్ ఇవ్వడానికి అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ చంద్రమోహన్,ఈసీ సభ్యులు రాజారామ్,సాయి,రామలింగా రెడ్డి,రామాంజనేయులు,సతీష్, రామకృష్ణ,షాహిద్,దీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల వద్ద కనిపించని వసతులు

**- మంచినీరు. నీడ, ప్రాథమికచికిత్స కిట్‌లు నిల్**



వేముల కదిలించే వార్త మే 20:

వేముల మండల పరిధిలోని ఉపాధి కూలీలను ఎండలు బెంబేలెత్తిస్తున్నాయి. పని ప్రదేశంలో సరైన వసతులు లేని కారణంగా వారికి రక్షణ కరువైంది. దీంతో పలువురు వడదెబ్బకు గురవుతున్నారు. అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో మాదిరిగా కాకుండా ఉపాధి హామీ పథకం పనులలో అక్రమాల కట్టడికి ప్రభుత్వం కూలీలు పనులకు వెళ్లే సమయంలో ఒకసారి వ్యక్తిగతంగా ఫొటో, పనులు చేసిన నాలుగు గంటల తర్వాత గ్రుపు ఫొటో తీయాల్సి వస్తుంది. దీంతో కూలీలు ఫొటోలు తీసే వరకు పనుల వద్దే ఉంటూ తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. మండు తున్న ఎండలతో కూలి పనులు అంటేనే భయపడు తున్నారు. కుటుంబాలు గడవని నిరుపేదలు ఎండ ల్లోనే పనులు చేస్తూ పోరాటం సాగిస్తున్నారు.

**మధ్యాహ్నం సమయం కావడంతో..**

ఉదయం 7 గంటలకు పనులకు వెళుతున్న కూలీలు 11గంటల వరకు అక్కడే ఉండి పనులు చేసి ఫొటోలు తీయించుకొని ఇళ్లకు చేరే సరికి మధ్యాహ్నం 12 గంటలు దాటుతోంది. దీంతో వడగాలిలో వారు నడిచి వస్తూ వడదెబ్బకు గురవుతున్నారు. ఎండలతో కూలీల హాజరు కూడా అంతంతమాత్రంగానే ఉంటోంది.వేముల మండలంలో రోజుకు 3000 మందే పనులకు వస్తున్నారు. ఎండా కాలం ఉపాధి పనులు అంటేనే భయపడుతున్నారు. పైగా ఉపాధి పనుల వద్ద కనీస వసతులు ఉండటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని ప్రదేశాలలో మంచినీరు, నీడకు టెంట్‌లు, ఎవరైన అనారోగ్యంకు గురైతే ఫస్టు ఎయిడ్ కిట్‌లను అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. అలానే పనులకు వచ్చిన కూలీలకు ఒకసారే ఫొటో తీయాలని నాలుగు గంటల సమయం వరకు ఉన్నఫొటోను రద్దుచేయాలంటున్నారు. వేసవి ఎండలు ముగిసే వరకు అధికారులు పనుల వద్ద నిబంధనలను సడలింపు చేయాలని వారు కోరుతున్నారు.

# బాల్య వివాహాలు టీనేజ్ ప్రెగ్నెన్సీ మీద అవగాహన

**- సమాజంలో బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత.**

**- డిప్యూటీ డిఎంఆర్ . ప్రసన్న లత**





వేముల కదిలించే వార్త మే 20


బాల్య వివాహాలు మరియు టీనేజ్ ప్రెగ్నెన్సీ మీద అవగాహన కార్యక్రమం మీద బుధవారం బెస్తవా రి పల్లి అంగన్వాడీ సెంటర్ మరియు వేల్పుల అంగన్వాడీ సెంటర్ లలో డిప్యూటీ డిఎంఆర్ . ప్రసన్న లత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు మరియు టీనేజ్ గర్భధారణ బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయి.చిన్న వయసులో గర్భధారణ వల్ల తల్లి మరియు శిశువు ఆరోగ్యానికి ప్రమాదాలు మరియు శిశువు లు తక్కువ బరువు తో లేదా నెలలు నిండక ముందేపుట్టే ప్రమాదం వుంది మరియు మరణాలు పెరుగుతాయి.బాల్య వివాహాలు బాలికల చదువును ఆపి వారి అభివృద్ధిని అడ్డుకుంటాయి.సమాజంలో బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత.తల్లిదండ్రులు మరియు సమాజం బాలికల విద్య మరియు ఆరోగ్యంపై అవగాహన పెంచాలి.మరియు తల్లి దండ్రు లు పిల్లల తో స్నేహ పూర్వ కంగా మాట్లాడి సరి యైన మార్గ దర్శనం ఇవ్వాలి,బాల్య వివాహాలు మరియు టీనేజ్ గర్భధారణను నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు చాలా అవసరం మరియు వెంట వెంటనే గర్భం ధరించటం వలన మరియు ప్రసవాలు వలన తల్లిలో పోషకా హారం లోపం మరియు తీవ్ర మై న రక్త హీనతకు కారణమవు తాయి,సరి యైన వివాహ వయసు లో పెళ్లి ల్లు అమ్మాయి లకు 18అబ్బా యలకు 21చేసుకోవా లని తెలియ చేసారు. ఈకార్యక్రమంలో ఉషారాణి డి వై,హెచ్ ఈ ఓ, రమేష్ సూపెర్వైసోర్, నవనీత ఏ ఎన్ ఎమ్,వీణ సి హెచ్ ఓ , మరియు వసుధ అంగన్వాడీ కార్యకర్త, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం తో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జూనియర్ ఎన్ టీ ఆర్ అభిమానులు

**- జూనియర్ ఎన్ టీ ఆర్ అభిమానుల రక్తదానం అభినందనీయం**

**- డాక్టర్ సుకన్య**



పులివెందుల కదిలించే వార్త మే 20

జూనియర్ ఎన్ టీ ఆర్ అభిమానుల రక్తదానం అభినందనీయం అని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య పేర్కొన్నారు.సినీ నటుడు జూనియర్ ఎన్ టీ ఆర్ 43 వ జన్మదినం సందర్భంగా పులివెందుల పట్టణ అభిమానుల అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలోని రక్తనిధి యందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆసుపత్రి ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య, పట్టణ అభిమానుల అసోసియేషన్ అధ్యక్షులు పీవీ,రమణ, ఉపాధ్యక్షులు నబీరసూల్,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభిమానాన్ని ఎన్నో రకాలుగా తెలుపతారని, కానీ మరొకరికి ప్రాణదానాన్ని ఇచ్చే రక్తదానం అన్ని దానాలకన్నా ఎంతో గొప్ప కార్యక్రమం అని, ఇందులో జూనియర్ ఎన్ టి ఆర్ అభిమానులు వినూత్న సేవా కార్యక్రమం, 50 మంది పులివెందుల ప్రాంత యువ అభిమానులు రక్తదానం తో తమ అభిమాన నటుడు జూనియర్ ఎన్ టి ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం ఎంతో శుభ పరిణామం అని రక్తదానం చేసిన అభిమానులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఆర్గనైజర్ శివ, రామాంజి, జహీర్ షాకీర్, ప్రసాద్, రహీం, బాషా,ఓమ్ కిరణ్, ఓబులేసు, లోకేష్,పీజీఆర్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ ఇన్చార్జి ఈ ఈ గా బాధ్యతలు

**- హరిసేవ నాయక్**

**- విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బాదంపాలు పంపిణీ**



పులివెందుల కదిలించే వార్త మే 20

పులివెందుల విద్యుత్ శాఖ డివిజన్ ఇన్చార్జి ఈఈ గా హరి సేవ నాయక్ బుధవారం పట్టణంలోని స్థానిక డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని తప్పకుండా ప్రతి ఒక్క వినియోగదారికి న్యాయం చేసే విధంగా అడుగులు వేస్తానని అనంతరం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాదంపాలు పంపిణీ కార్యక్రమం లో కూడా పాల్గొనడం జరిగిందని. ఈ సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క విద్యుత్ అధికారులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఈ గురు మోహన్ రెడ్డి, ఏడి నాగేంద్ర, కడప రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి అశోక్ బాబు, డివిజన్ ప్రెసిడెంట్, పుల్లయ్య, , లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి, లైన్మెన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాటి మనిషికి సహాయం చేయడం మానవత్వానికి ప్రతీక

**- వాకింగ్ సోదరుల దాతృత్వం మరువలేనిది-**

**- అర్బన్ సీఐ శ్రీరామ్**



పులివెందుల కదిలించే వార్త మే 20

సాటి మనిషికి సహాయం చేయడం మానవత్వానికి ప్రతీక. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం వల్ల సమాజంలో శాంతి, సామరస్యాలు పెరుగుతాయి. ఇది మనకు మానసిక తృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని, పులివెందుల,అర్బన్ సీఐ శ్రీరామ్ వాకింగ్ సోదరుల దాతృత్వం మరువలేనిదని పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక నగరవనం (ఇందిరమ్మ రాణి తోపు) పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్కులో టికెట్ కౌంటర్లో పనిచేస్తున్న రాధాకృష్ణ ఇటీవల ఛాతి నొప్పి రావడంతో ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లాడు. ఆయన పేదరికం గమనించిన వాకింగ్ మిత్రులు అందరూ చేయి చేయి కలిపి రూ.1,17,000(ఒక లక్ష 17 వేలు రూపాయలు) వసూలు చేశారు. ఆయన ఆరోగ్యం కుదుటపడాలని ఆకాంక్షించారు. ఈ మొత్తాన్ని సీఐ శ్రీరామ్ చేతులమీదుగా వాకింగ్ మిత్రులందరి సమక్షంలో రాధాకృష్ణ కు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ శ్రీరామ్ మాట్లాడుతూ మన పక్క ఏమి జరుగుతున్న పట్టించుకోని ఈ సమాజంలో వాకింగ్ మిత్రులు మానవతా దృక్పథంతో రాధాకృష్ణకు సాయం అందించడం గర్వకారణం అన్నారు. మానవతా విలువలు పెంపొందించే విధముగా వాకింగ్ మిత్రులు చూపించారన్నారు. ప్రతి ఒక్కరూ సాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నగరవనం, రాణి తోపు వాకింగ్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు

# సోషల్ అవేర్నెస్ పై ర్యాలీ కార్యక్రమం

**- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల నిషేధం, హెల్మెట్ వినియోగం, చెట్ల పెంపకం- ఆవశ్యకత"**






పులివెందుల కదిలించే వార్త మే 20

వేద అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం సత్రం స్కూల్ నందు నిర్వహించిన "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల నిషేధం, హెల్మెట్ వినియోగం, చెట్ల పెంపకం- ఆవశ్యకత" పై జరిగిన సోషల్ అవేర్నెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ సి. ముని కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగాకమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని మానేసి, వాటికి ప్రత్యామ్నాయాలైన జ్యూట్ బ్యాగులు, గుడ్డ సంచులు, పేపర్ బ్యాగులు వంటివి ఉపయోగించేలా తల్లిదండ్రులకు తెలియజేయాలని, విద్యార్థులు కూడా వాటిని పాటించాలని సూచించారు.అలాగే వాహనదారులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అది ప్రాణాపాయ పరిస్థితుల నుంచి రక్షిస్తుందని, లేకపోతే కుటుంబాలు చిన్నాభిన్నమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.అదేవిధంగా అవకాశం దొరికినప్పుడల్లా చెట్లు నాటే అలవాటు విద్యార్థులు పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన విద్యార్థులతో ముచ్చటించగా, పిల్లలందరూ కమిషనర్ మాటలకు చప్పట్లతో కేరింతలు కొట్టారు.తదనంతరం నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వేద అకాడమీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక స్థలం కబ్జా ఆరోపణల్లో నిజం లేదు

**- అవగాహన లేని వారి ఆరోపణలను పట్టించుకోవద్దు**

**- విజయ హోమ్స్ కమిటీ సభ్యులు**



పులివెందుల కదిలించే వార్త మే 20

పులివెందుల పట్టణంలోని కడప రోడ్డు విజయ హోమ్స్ లో పురపాలక స్థలం కబ్జా ఆరోపణల్లో వాస్తవం లేదని అవగాహన లేని వారి ఆరోపణలను పట్టించుకోవలసిన అవసరం లేదనివిజయ హోమ్స్ ప్రెసిడెంట్ వీరారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వైయస్ వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీ మురళి, వైస్ ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, ట్రెజరర్ రామాంజనేయులు రెడ్డి, జనరల్ సెక్రటరీ సుబ్బారెడ్డి, జాయింట్ సెక్రటరీ సోమేశ్వర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, లు పేర్కొన్నారు. బుధవారం విజయ హోమ్స్ లో కమిటీ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ విజయ హోమ్సులో పురపాలక శాఖ సంబంధించిన ఆస్తిని ఎవరు కబ్జా చేయలేదని, పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కే వేలమారి పల్లె గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 48 ఏ లో విజయ హోమ్స్ ఓనర్లు మున్సిపాలిటీ కి గతంలో ఒక ఎకరా 62 సెంట్లు స్థలం ఇవ్వడం జరిగిందని, అందులో మున్సిపాలిటీ వారు జిమ్ము పరికరాలు, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విజయ హోమ్స్ కమిటీ ఆధ్వర్యంలో ఇక్కడ కేవలం వాకింగ్ చేసే వారికి ఇబ్బంది కలగకుండా బాత్రూంలు సొంత నిధులతో కట్టించడం జరిగిందని, కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించుకునేందుకు ఒక సెంటు స్థలంలో ఒకరేకుల షెడ్డు 3 లక్షల రూపాయలు వేయంతో నిర్మించడం జరిగిందన్నారు. ఈ పార్కులో వాకింగ్ చేసే టైంలో వర్షాలు పడినప్పుడు గానీ లేదా కాసేపు సేద తీర్చుకునేందుకు ఈ షెడ్డు 3 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. ఇది కేవలం మున్సిపాలిటీకి సంబంధించిన స్థలమే కానీ ఎవరు ఇక్కడ కబ్జా చేయలేదని వారన్నారు. కానీ కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారని ఆరోపణలు చేస్తున్నారని అలాంటి వారిని ఎవరిని నమ్మవద్దని ప్రభుత్వానికి కేటాయించిన స్థలాన్ని కబ్జా చేయాల్సిన అవసరం ఎవరికీ లేదని, ఈ స్థలంలో పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసిన బోర్డు కూడా అలానే ఉందని అలాంటి స్థలాన్ని ఎలా ఆక్రమిస్తారని, ఆ స్థలానికి ప్రభుత్వం వారు చుట్టూ కాంపౌండ్ కూడా నిర్మించడం కూడా జరిగిందన్నారు. అధికారులు వచ్చి ఒకసారి పరిశీలిస్తే పూర్తి విషయాలు అర్థం చేసుకొని వివరణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేశారు.

# ప్రభుత్వ ఐటిఐ అడ్మిషన్లు ప్రారంభం

**- ప్రిన్సిపల్ వెంకటరెడ్డి**



తొండూరు కదిలించే వార్త మే 20 తొండూరు మండలంలోని ప్రభుత్వ ఐటిఐ తొండూరు నందు 2026-27 సంవత్సరమునకు గాను,మొదటి విడత అడ్మిషన్ కౌన్సిలింగ్ కై 10 వతరగతి పాసైన అభ్యర్థుల నుండి దరఖాస్తు లు (ఉఅఎ ఖజూ.స్త్రశీజ.ఱఅ షవఎ-ంటవ నందు) కోరడమైనది. ఆన్లైన్ నందు రిజిష్టరు చేసుకున్న అప్లికేషన్ మరియు సర్టిఫికెట్ లు ప్రభుత్వ ఐ.టి.ఐ తొండూరు నందు వెరిఫికేషన్ చేయించు కోవాలని ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి అన్నారు.ఆన్లైన్లో అప్లికేషన్స్ రిజిస్టర్ చేసుకో వడానికి చివరి తేది: 30/6/2006. దరఖాస్తు చేసకొన్న అప్లికేషన్ 02/07/2026 తేది లోపల ప్రభుత్వ ఐ.టి.ఐ.తొండూరు నందు సర్టిపికేట్ లు వెరిఫికేషన్ చేయించు కోవాలి.ఈ ఐ.టి ఐ నందు డ్రాఫ్ట్స్ మెన్ సివిల్,ఎలక్ట్రిషియన్,ఫిట్టర్ మరియు మెకానిక్ డీ జల్ ట్రేడులు కలవు.ఇతర వివరములకు ప్రభుత్వ ఐ.టి.ఐ.తొండూరు నందు సంప్రదించగలరు.

## ఫీజు రియింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి...

**- సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా పెడుగులలోఉన్న విద్యార్థుల ఫీజులు...**

**- ఏ ఎస్ వై ఎఫ్ జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్య..**



కడప మే 20 కదిలించే వార్త

సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు రావాల్సిన 10 వేల కోట్ల రూపాయల ఫీజుల ను చెల్లుంచలేదని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు చేటని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్యా అన్నారు. బుధవారం వారి కార్యాలయం లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులు వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చిన లోకేష్, ఇప్పుడు విద్యా శాఖ మంత్రి అయ్యి మూడు సంవత్సరాలు గడుస్తున్నా వేల కోట్ల రూపాయలు ఎందుకు పెండింగ్లో పెట్టారని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వలన చాలా మంది విద్యార్థులు చదువులు పూర్తి చేసుకోలేక, సర్టిఫికెట్స్ తెచ్చుకోలేక అవస్థలుపడేది విద్యాశాఖ మంత్రి లోకేష్ కి తెలియదా అని ప్రశ్నించారు. జి. ఓ. నెంబర్ 77 ను రద్దు చేసి అందరికి ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నీట్ పరీక్షను ఎన్ టి ఏ ఆధ్వర్యంలో కాకుండా రాష్ట్ర ల వారీగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**నూతన కమిటీ ఎన్నిక...**

ఏ ఎస్ వై ఎఫ్ నూతన జిల్లా అధ్యక్షులుగా సునీల్, ప్రధాన కార్యదర్శి గా ఆఫ్రిద్, కోశాధికారుగా బాలాజీ, జిల్లా కమిటీ సభ్యులు గా ఏలీయా, సునీల్ ప్రశాంటూ హనీఫ్, గంగ సురేష్ లను ఎన్నుకున్నారు.

## వెంకటసుబ్బమ్మను తక్షణమే స్వదేశానికి వచ్చేలా చూడాలి



కడప మే 20 కదిలించే వార్త

జీవనోపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వెంకట సుబ్బమ్మను తక్షణమే స్వదేశానికి వచ్చేలా చూడాలని బాధిత కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.ఈ మేరకు వారు కడప నగరంలోని బుధవారం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వెంకట సుబ్బమ్మ గల్ఫ్ దేశానికి వెళ్లిందన్నారు. అయితే గత నాలుగు నెలలుగా ఆమె తీవ్ర అనారోగ్యం బారిన పడి స్వదేశానికి రాలేక ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. ఈ విషయంగా సంబంధిత సేట్ వద్ద మొరపెట్టుకున్నా వారు పట్టించుకోవడం లేదన్నారు. పేద కుటుంబానికి చెందిన వెంకట సుబ్బమ్మ అనారోగ్య దృష్ట్యా తక్షణమే స్వదేశానికి చేరేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్తోపాటు స్థానిక ఎమ్మెల్యే మాధవీరెడ్డి, టీడీపీ నేత శ్రీనివాసులురెడ్డి చొరవ చూపాలని కోరారు. మానసిక సంఘర్షణకు గురవుతున్న ఆ కుటుంబాన్ని ఆదుకునే చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కడప జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ బందు విజయవంతం

**.... ఏఐఓసిడి**




కడప మే 20 కదిలించే వార్త

మా జాతీయ సంస్థ ఎఐఓసీడి పిలుపు మేరకు బుధవారం ర్యాలీ, బంద్ విజయవంతంగా నిర్వహించడం జరిగినది. కడప నగరం గోకుల్ సర్కిల్ నుంచి ఏడు రోడ్డు సర్కిల్ పాత బస్టాండు కృష్ణ సర్కిల్ మీదుగా ర్యాలీగా నినాదాలు సాగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నరసింహ మూర్తి మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 12.40 లక్షలకు పైగా కెమిస్టు సంబంధిత ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏజే ఓసిడి ప్రజా ఆరోగ్య భద్రత పరిరక్షణ కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి సమర్పించిన వినతి పత్రంలో ఫార్మసిటికల్ వ్యాపార రంగాన్ని ప్రభావితం చేస్తూ కీలక సమస్యలపై పలుమాలు విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని సంఘం పేర్కొంది అన్నారు. అందువల్లనే దేశ వ్యాప్తంగా బంద్ నిర్వహించామన్నారు. ఫేక్ మెడిసిన్స్ వస్తున్నాయి చాలా జాగ్రత్తగా ఊహించాలన్నారు. ఇది పూర్తిగా సమాజం కోసమే చేయడం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబెర్స్, కడప సిటీ రీటైల్ అసోసియేషన్ ప్రసాద్ రెడ్డి , మస్తాన్ ఖాన్, ఇతర ఈసీ మెంబెర్స్ , కడప సిటీ హోల్ సేల్ అసోసియేషన్ సుబ్బారెడ్డి, ఇతర సభ్యులు, కడప జిల్లా ఫార్మా అసోసియేషన్ గణేష్ సభ్యులు, ఇంకా సిటీలోని అసోసియేషన్ కెమిస్ట్ సోదరులందరూ పాల్గొన్నారు.

# 30 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం

కడప మే. 20 కదిలించే వార్త

మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాలను నాశనం చేయడమే కాకుండా, మెదడు పనితీరును దెబ్బతీసి, ప్రాణాంతకమైన వ్యసనానికి దారి తీస్తాయని 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి అన్నారు. కడప నగరంలోని తెలుగు గంగ కాలనీలో నిర్వహిస్తున్న ఎన్.సి.సి వార్షిక శిక్షణా శిబిరంలో భాగంగా క్యాడెట్లకు "మత్తు పదార్థాల వినియోగము దుష్పరిణామాలు" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ వి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన జ్ఞాపకశక్తి మందగించడం, ఆలోచనా శక్తిని కోల్పోవడం మానసిక సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. కావున అటువంటి అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని క్యాడెట్లకు సూచించారు. కడప నార్కోటిక్ ఇంచార్జ్ ఈగల్ డిపార్ట్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి మాట్లాడుతూ, టీనేజ్ మరియు యువత ఈ అలవాటు బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి క్యాడెట్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, నీలకంఠేశ్వర్ రెడ్డి, ఈగల్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ ఆయుబ్ ఖాన్, యువజన సర్వీసుల శాఖకు చెందిన సుబ్బరాయుడు, క్యాంప్ అడ్జటెంట్ కెప్టెన్ డాక్టర్ నీలయ్య, క్వార్టర్ మాస్టర్ లెఫ్టినెంట్ నాగశేషాద్రి, ట్రైనింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ సురేంద్ర నాయక్, ఎన్.సి.సి అధికారులు జయచంద్రబాబు, చిరంజీవి, శామ్యూల్, మెహబూబ్ బాషా, పరేడ్ ఇన్స్ట్రక్టర్లు సుబేదార్ సునీల్ కుమార్ మాలిక్, సుబేదార్ అనిల్ కుమార్,




దిలీప్ పాల్, బాలకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, అలాగే ఆఫీస్ సూపరింటెండెంట్ సురేష్, సిబ్బంది సరస్వతి, మల్లేశ్వరి, పుష్పరాజ్, రాజగోపాల్ రెడ్డి, శివప్రసాద్, గౌస్ బాషా, అంకయ్య మరియు సీనియర్ క్యాడెట్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రజలతో మమేకమైన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త మే 20

పులివెందులలోని జగన్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రజలతో మమేకమై ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల పర్యటనలో భాగంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రయత్నం చేశారు అదేవిధంగా తనను కలిసినటు వంటి పార్టీ శ్రేణులతో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# చిత్తూరు పార్లమెంటు పరిధిలో గిడ్డంగుల అభివృద్ధి, నియంత్రణా ప్రాధికార సంస్థ ఏర్పాటుకు సహకరించండి

**- ఏపీ సీఎం చంద్రబాబుకు వినతి పత్రం సమర్పించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు,..సీఎంకు ధన్యవాదాలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

చిత్తూరు కదిలించే వార్త 20 మే చిత్తూరు జిల్లాలోకుప్పం నియోజకవర్గంలో చిత్తూరు పార్లమెంటు పరిధిలో గిడ్డంగుల అభివృద్ధి, నియంత్రణా ప్రాధికార సంస్థ ఏర్పాటుకు సహకరించాలని, రైతులు తాము పండించిన పంటలకు రక్షణ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కుప్పం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి, హెలిప్యాడ్ వద్ద సాదర స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., చిత్తూరు పార్లమెంటు పరిధిలో గిడ్డంగుల అభివృద్ధి, నియంత్రణా ప్రాధికార సంస్థ(ఔణ=ూా)ను ఏర్పాటు చేసి, రైతులు తమ పంటను గిడ్డంగుల్లో నిల్వ చేసుకోవడంతో పాటు రక్షణ కల్పించేందుకు వెసులుబాటు కల్పించి, ఆదుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు వినతి పత్రం సమర్పించారు.

### రైతు తన పంటను రిజిస్టర్డ్ గిడ్డంగిలో నిల్వ చేస్తే

ఇస్తారనీ.., ఇది పంటకు ఒక రసీదు లాంటిదని సీఎం చంద్రబాబుకు వివరించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ,దీన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి లోన్ తీసుకోవచ్చునీ, అంతేకాకుండా రైతు పంటను తక్కువ ధరకు అమ్మాల్సిన అవసరం లేకుండా, ధర పెరిగే వరకు ఆగవచ్చునని వివరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే గిడ్డంగులు రైతులకు బ్యాంకు లాకర్ లాగా పనిచేసే సంస్థలా సేవలందిస్తాయనీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సవివరంగా తెలియజేశారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ. దీని పై ప్రత్యేక దృష్టి సారించి, రైతన్నలకు బాసటగా నిలవాలని విన్నవించారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు తెలియజేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.



# శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ

**- భక్తులకు దివ్యానుభూతి కలిగేలా విస్తృత ఏర్పాట్లు : టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర**

తిరుపతి రూరల్ కదిలించే వార్త 20 మేతిరుపతి జిల్లా నారాయణవనం లో సాంప్రదాయం, సంస్కృతి, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా బ్రహ్మోత్సవాలుమే 28 నుండి జూన్ 5 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలువిద్యుద్దీపాలు, పుష్పాలంకరణలతో ముస్తాబుకానున్న ఆలయ ప్రాంగణంనారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు, కరపత్రాలను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర బుధవారం తిరుపతిలోని ఈవో నివాస గృహంలోని కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. భక్తులకు దివ్యానుభూతి కలిగేలా ఏర్పాట్లు : టీటీడీ ఈవోఈ సందర్భంగా టీటీడీ ఈవో మాట్లాడుతూ మే 28 నుండి జూన్ 5 వరకు నారాయణవనంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయని తెలిపారు. మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మే 27న అంకురార్పణం, జూన్ 4న దివ్య కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బ్రహ్మోత్సవాలకు సాంప్రదాయం, సంస్కృతి, ఆధ్యాత్మిక సమ్మేళనంగా ఏర్పాట్లు చేపట్టాలని, భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వేసవి నేపథ్యంలో త్రాగునీరు, అన్నప్రసాదాల పంపిణీ, చలువ పందిళ్లు, వైట్ పెయింటింగ్, ఆలయ పరిసరాల్లో ఆహ్లాదకర రంగోలీలు, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, సాంప్రదాయ పెయింటింగ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.వాహన సేవలుబ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు స్వామివారు, అమ్మవారు వివిధ దివ్య వాహనాలపై విహరించి భక్తులకు అనుగ్రహ దర్శనం ఇవ్వనున్నారు.

మే 28 -- ధ్వజారోహణం, పెద్దశేష వాహనం
మే 29 -- చిన్నశేష వాహనం, హంస వాహనం
మే 30 -- సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం
మే 31 -- కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం




జూన్ 1 -- మోహినీ అవతారం, గరుడ వాహనం
జూన్ 2 -- హనుమంత వాహనం, గజ వాహనం
జూన్ 3 -- సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం
జూన్ 4 -- రథోత్సవం, అశ్వవాహనం, కల్యాణోత్సవం
జూన్ 5 -- చక్రస్నానం, ధ్వజావరోహణం

జూన్ 4న వైభవంగా శ్రీ స్వామివారి కల్యాణోత్సవం

జూన్ 4వ తేదీ రాత్రి 8.30 గంటలకు నిర్వహించే శ్రీ స్వామివారి కల్యాణోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈవో అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయాల డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఆలయ అర్చకులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నగరంలోని నిషేదిత ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠినచర్యలు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 20 మే

తిరుపతిలోనగరపాలక సంస్థ పరిధిలోని నిషేదిత ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, ప్రకటన బోర్డులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రభుత్వ ఉత్తర్వులు నంబరు 253 తేది: 02 -12 -2025, మేరకు తిరుపతి నగరపాలక సంస్థ పరిదిలో నగరపాలక సంస్థ నుండి అనుమతి లేకుండా ఎటువంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టకూడదని తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిదిలోని అన్ని కూడళ్లలో, రోడ్డు ఢివైడర్లలో, తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ వారి ఉత్తర్వుల మేరకు గరుడ వారది పైన, పిల్లర్లకు, గరుడ వారది పిల్లర్లకు మద్య గల డివైడరు లందు, నగర పరిది లోని అన్ని ఫుట్ పాత్ ల పైన ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టుట నిషేదించామని తెలిపారు. నగర పాలక సంస్థ అనుమతి లేని వారికీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ప్రింట్ చేయకూడదని, కట్టకూడదని ప్రింటింగ్ యజమానులకు సూచించారు. నగరపాలక సంస్థ పరిదిలోని, చుట్టూ ఉన్న పంచాయతీలోని అన్ని ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ల యజమానులు, వ్యాపార వేత్తలు, రాజకీయ పార్టీల వారు నగరంలోని నిషేదిత ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయకుండా నగరపాలక సంస్థకు సహకరించాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించి, చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని, డిప్యూటీ కమిషనర్ అమరయ్య ఆ ప్రకటనలో హెచ్చరించారు.

# గండి వీరాంజనేయ స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం.

**- కార్య నిర్వహణ అధికారి పట్టెం గురు ప్రసాద్.**



గండి కదిలించే వార్త మే 20

గండి క్షేత్రం నందు వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి హుండీ 20వ తేదీన బుధవారం 8 గంటలకు లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కార్యనిర్వహణాధికారి పట్టెం గురు ప్రసాద్, మరియు దేవస్థాన చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తెలియజేశారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ వారి కార్యాలయం నుండి తనిఖీ అధికారి పర్యవేక్షణలో మరియు ఆర్కేవ్యాలీ పోలీస్ స్టేషన్ నుండి ఎ.ఎస్.ఐ బందోబస్తు నడుమ,ఆలయంలో ఉన్న ఏడు శాశ్వత హుండీలను తెరిచి లెక్కించగా అందులో నగదు మొత్తం రు 23, 71,689.00 మరియు అన్న ప్రసాద వితరణ ఉండి ద్వారా రు 21,584.00 నగదుగా మరియు మిక్స్ బంగారం వస్తువులు000.5.900 గ్రాములు,మిక్స్ వెండి వస్తువులు 00.420.500 గ్రాములు రాగా ఈ మొత్తము ఏపీజీబీ చక్రాయిపేట బ్యాంక్ నందు జమ చేయడం జరిగిందని కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

# అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో డ్రోన్ కెమెరాల నిఘా నీడలో లింగాల .



లింగాల కదిలించే వార్త మే 20

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు బుధవారం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన డ్రోన్ కెమెరాల వినియోగంతో లింగాల మండల పరిధిలో అసాంఘిక శక్తుల కదలికలపై మరియు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యక్తులపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూట్రాఫిక్ ఉల్లంఘనలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ ఈ-చలానాలు వేస్తామని అన్నారు.ప్రజల భద్రత దృష్ట్యా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని లింగాల ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి కోరారు.అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక చర్యలకు సంబంధించి డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారాన్ని అందించాలని లింగాల ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి ప్రజలకు సూచించారు.

# తీవ్రమైన ఎండల కారణంగా 'రైతు పండుగ' తాత్కాలిక వాయిదా

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



పులివెందుల కదిలించే వార్త మే 20:

ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు జిల్లాలో జరగవలసిన 'రైతు పండుగ' కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.?వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం ఈ మూడు రోజుల పాటు జిల్లాలో తీవ్రమైన హీట్ వేవ్స్ (వడగాల్పులు) వీచే అవకాశం ఉందని,ఎండ తీవ్రతతో పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రమాదం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కార్యక్రమానికి హాజరయ్యే రైతులు,ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు.రైతుల క్షేమమే మాకు ముఖ్యం అని తీవ్రమైన ఎండల దృష్ట్యా రైతు పండుగను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాం అని పరిస్థితి అనుకూలించిన తర్వాత త్వరలోనే ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన కొత్త తేదీలను అధికారికంగా ప్రకటిస్తాం అన్నారు.?కావున జిల్లాలోని రైతులు,అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని గమనించాలని, తదుపరి తేదీల ప్రకటన వరకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# ఏఆర్ పోలీస్ సిబ్బందికి వీక్లీ పరేడ్‌లో భాగంగా యోగా సెషన్






**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 20 :**
జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు...బుధవారం వీక్లీ పరేడ్‌లో భాగంగా స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఏఆర్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక యోగా సెషన్ నిర్వహించారు. ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా మరియు ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం ఒత్తిడితో కూడిన విధులను నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసమే ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక యోగా శిక్షణను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ యోగా సెషన్‌లో ఏఆర్ సిబ్బంది అందరూ అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అనుభవజ్ఞులైన యోగా నిపుణుల పర్యవేక్షణలో సిబ్బందికి పలు రకాల ఆసనాలు, ప్రాణాయామం, మరియు ధ్యానం (Meditation) లపై అవగాహన కల్పించి, వారితో యోగాసనాలు వేయించారు.ఒత్తిడి నివారణ: రోజువారీ విధుల్లో ఎదురయ్యే తీవ్రమైన మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడానికి మరియు మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.ఆరోగ్య సంరక్షణ: సరైన విశ్రాంతి లేకపోవడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను క్రమం తప్పకుండా యోగాసనాలు చేయడం ద్వారా అధిగమించవచ్చని వివరించారు.పనితీరు మెరుగుదల: యోగా వల్ల పోలీస్ సిబ్బందిలో ఏకాగ్రత, క్రమశిక్షణ పెరిగి, వారి విధి నిర్వహణ మరింత మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో గ్రామాలకు ఆర్టీసీ బస్సులు

- మాదాపురం, పాతపాళ్యంకు ఆర్టీసీ సర్వీసులు ప్రారంభం
- కార్యక్రమంలో పాల్గొన్న రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, ఆర్.ఎం
- ఎమ్మెల్యే సునీత, నాగరాజు, ఆర్.ఎం కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు
- సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజాపాలన సాగుతోందన్న ఎమ్మెల్యే సునీత





**అనంతపురం, కదిలించే వార్త, మే 20 :**
గ్రామం పుట్టినప్పటి నుంచి అసలు ఆర్టీసీ బస్సే చూడని గ్రామానికి ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో ఆర్టీసీ బస్సు వచ్చింది. మరో గ్రామానికి రద్దైన ఆర్టీసీ సర్వీస్ పునరుద్ధరించారు. రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం పాతపాళ్యం గ్రామానికి ఇంతవరకు ఏపీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యమే లేని పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లగా.. ఆమె ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్, ఆర్.ఎం దృష్టికి తీసుకెళ్లగా.. కొత్తగా సర్వీస్ ఏర్పాటు చేశారు. పాతపాళ్యం గ్రామానికి అనంతపురం నుంచి ప్రతి రోజు ఉదయం సాయంత్రం బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ఇవాళ గ్రామానికి వెళ్లిన బస్సుకు... గ్రామస్తులు అలంకరించి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలుపుతూ బస్సులో ప్రయాణించారు. మరోవైపు గతంలో బస్సు సర్వీసు ఉండి ప్రస్తుతం రద్దు చేయబడిన మాదాపురం గ్రామస్థులు విషయాన్ని ఎమ్మెల్యే సునీతకు విన్నవించారు. ఆమె ప్రత్యేక చొరవ తీసుకుని.. అనంతపురం నుంచి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించారు. బుధవారం గ్రామానికి వచ్చిన బస్సుకు గ్రామస్థులు ప్రత్యేకంగా అలంకరించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే సునీతతో పాటు ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, ఆర్.ఎం తో కలిసి గ్రామానికి వెళ్లి బస్సు సర్వీస్ ని ప్రారంభించారు. అలాగే ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ.. ప్రయాణికులతో మాట్లాడారు. గ్రామస్థులు ఎమ్మెల్యే సునీతకు, నాగరాజుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజలకు కష్టం ఉందంటే ప్రభుత్వం వెంటనే స్పందిస్తోందన్నారు. ఆర్టీసీ బస్సు లేక ఇబ్బంది పడుతున్న విషయం తమకు తెలియగానే.. వెంటనే సర్వీసులు ఏర్పాటు చేశారని.. ఇందుకు పూల నాగరాజుకు, ఆర్.ఎం కు గ్రామస్థుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు, దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. దీనిపై మహిళల్లో ఆనందం వ్యక్తమవుతోందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కాకుండా ప్రజల సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# జిల్లాను ప్రగతి పథంలో నిలపాలి....

**- జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్**



**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 20:**
శ్రీ సత్య సాయి జిల్లాను ప్రగతి పథంలో నెలపాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు శ్రీ సత్యసాయి జిల్లాలోని 32 మండలాలకు సంబంధించి ఏప్రిల్ నెలకు గాను స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) 'సస' (ూూూూ) ప్రగతి ర్యాంకులను జిల్లా యంత్రాంగం వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, చెత్త సేకరణ, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాల ఆధారంగా ఈ ర్యాంకులు కేటాయించారు.84 పాయింట్లతో మడకశిర, అమరాపురం మండలాలు సంయుక్తంగా మొదటి స్థానంలో నిలిచాయి. రొల్లా (83 పాయింట్లు) తర్వాతి స్థానంలో ఉంది.కేవలం 65 పాయింట్లతో హిందూపురం జిల్లాలోనే చివరి స్థానంలో (32వ ర్యాంకు) నిలిచింది.జిల్లా మొత్తం 467 గ్రామ పంచాయతీల పరిధిలో సగటున 76 పాయింట్ల ప్రగతి నమోదైంది. జిల్లా వ్యాప్తంగా ూఱఖీ ూశ్రీబం 100 శాతం సాధించగా, ఇంటింటికీ చెత్త సేకరణ (ఱ2ఱ) 59.62 శాతంగా నమోదైంది. వెనుకబడిన మండలాలు మరింత వేగంగా పనిచేయాలని అధికారులు ఆదేశించారు.వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల నిర్మాణం (×ూూ) -- 15 మార్కులు,కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు (సామూహిక మరుగుదొడ్లు) -- 15 మార్కులు,100% ఇంటింటికీ చెత్త సేకరణ (ఱ2ఱ) -- 20 మార్కులు,100% మూలాల్లోనే చెత్త వర్గీకరణ (ూశీబతీఎవ ూవస్త్రతీవస్త్రఎశీఅ) -- 20 మార్కులు,ఓడిఎఫ్ ప్లస్ మోడల్ సాధన -- 30 మార్కులు,అర్బన్ లోకల్ బాడీస్ పరిధిలో ముమ్మరంగా ప్రజల ఫీడ్‌బ్యాక్ శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పట్టణ ప్రాంతాలలో (ఖూదీ) ప్రభుత్వ నిబంధనలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరణ ముమ్మరంగా సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 17,159 ఫీడ్‌బ్యాక్‌లు నమోదయ్యాయి. హిందూపురం 8,332 (మొదటి స్థానం)ధర్మవరం 4,499,కదిరి 2,047,పుట్టపర్తి 1,168,మడకశిర: 707,పెనుకొండ: 406,పీఎం సూర్య ఘర్ (ఉచిత సౌర విద్యుత్ పథకం) ప్రగతి సమీక్ష జిల్లాలో 'పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన' కింద సోలార్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అత్యంత వేగంగా కొనసాగుతోంది. బుధవారం అధికారులు ఈ పథకం పురోగతిపై నిరంతర సమీక్ష నిర్వహించారు.శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో మొత్తం 45,428 దరఖాస్తులు నమోదు కాగా, రికార్డు స్థాయిలో 45,407 దరఖాస్తులకు ఫీజిబిలిటీ అనుమతులు లభించాయి. కేవలం 21 దరఖాస్తులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి.ఇప్పటివరకు 13,356 మంది లబ్ధిదారులు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు కోసం వెండార్లను ఎంచుకున్నారు. మిగిలిన వారు కూడా త్వరగా ఎంచుకునేలా అవగాహన కల్పించాలని అధికారులు ఆదేశించారు.జిల్లాలో ఇప్పటివరకు 3,366 సౌర విద్యుత్ ప్రాజెక్టుల సంస్థాపన పూర్తయింది. అందులో 1,108 దరఖాస్తులకు సంబంధించి సబ్సిడీ మొత్తం లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయింది. తుది తనిఖీల్లో ఉన్న 243 దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతికూల వార్తలపై అలసత్వం వద్దు.పత్రికలు, సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రతికూల (అడ్వర్స్) వార్తలపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యలపై వచ్చే వార్తలను నిర్లక్ష్యం చేయకుండా, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను మీడియాకు కూడా వివరించాలని సూచించారు. ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలగకుండా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పన్ను వసూళ్ల పెంపుపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్





**పుట్టపర్తి, కలెక్టరేట్ , కదిలించే వార్త మే 20:**
బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో జీఎస్టీ, వృత్తి పన్ను (ప్రొఫెషనల్ టాక్స్) వసూళ్లను మరింత సమర్థవంతంగా పెంచాలని, ఇందుకు ప్రభుత్వంలోని అన్ని శాఖలు వాణిజ్య పన్నుల శాఖ (ఱ ఐవజూఖతీఎవత్) కు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.వాణిజ్య పన్నుల శాఖకు చెందిన ఉన్నతాధికారులు మరియు జిల్లా అధికారులతో కలిసి "సెంట్రల్ కో-ఆర్డినేషన్ కమిటీ" ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన ఆదేశాలు జారీ చేశారు.సీసీఎస్టీ ఉన్నతాధికారుల సూచనల ప్రకారం జిల్లాలో జీఎస్టీ రెవెన్యూను గణనీయంగా పెంచేందుకు జిల్లా స్థాయి అధికారులు మరియు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు సమన్వయంతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలి.జిల్లాలో బకాయి ఉన్న ప్రొఫెషనల్ టాక్స్ వసూళ్లను వేగవంతం చేయాలని, కలెక్షన్ల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పన్నుల వసూళ్లు కేవలం ఒక్క శాఖకే పరిమితం కాకుండా, ప్రభుత్వంలోని అన్ని విభాగాలు వాణిజ్య పన్నుల శాఖకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ తగిన సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమీషనర్ (ఖీూజ డిప్యూటీ కమీషనర్)-స్వర్ణ లత, అసిస్టెంట్ కమీషనర్(పుట్టపర్తి సర్కిల్)-ఎం.చందు, సహాయకమిషనర్(హిందూపూర్ సర్కిల్)-వై.కృష్ణవేణి, ఈ.సహాయ కమీషనర్లు-ూ,గనులు శాఖ ఎడి అమీర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యువతీ యువకులు నైపుణ్యాలు పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలి -జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

**- ప్రభుత్వం ద్వారా అందించే నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి -కందికుంట వెంకట ప్రసాద్, శాసనసభ్యులు, కదిరి.**







కదిరి, కదిలించే వార్త, మే 20:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కదిరి లోని ూుచీ ప్రభుత్వ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఏర్పాటుచేసిన స్కిల్ హబ్ ని జిల్లా కలెక్టర్ మరియు కదిరి శాసన సభ్యులు సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన ప్రోగ్రాములో సైబర్ సెక్యూరిటీ కోర్సులో శిక్షణ పొందుతున్న యువతీ యువకులతో వారు మాట్లాడారు. దీనిలో భాగంగా స్కిల్ హబ్ లో ఎటువంటి నైపుణ్య శిక్షణలు జరుగుతున్నాయి, వాటికి కావాల్సిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ని పరిశీలించడం జరిగింది. స్కిల్ హబ్ లో ఇప్పటివరకు జరిగిన శిక్షణలు, ఏ ఏ రంగాలలో శిక్షణలో జరిగాయి, వాటి యొక్క ఉపాధి అవకాశాలను పరిశీలించి, యువతకు ఉపయోగపడే విధంగా, ఫ్యూచర్ స్కిల్స్ ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారికి ఆదేశించారు. శిక్షణానంతరం వారికి మంచి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. అదేవిధంగా యువతీ యువకులకు ప్రస్తుతం ఉన్నటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మరియు వివిధ రకాల సాఫ్ట్వేర్ కోర్సులపై శిక్షణ ఇవ్వాలని సూచించడం జరిగింది. ఈ అవకాశాలను ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసినటువంటి స్కిల్ హబ్ లో శిక్షణ పొందేలా యువతీ యువకులను ప్రేరేపించి, వారి నైపుణ్యాలను పెంపొందించి, ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించేలా చేయాలని సూచించారు. శిక్షణ తీసుకుంటున్న వారికీ, వారు శిక్షణ కిట్లను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి స్మిత, మాస్టర్ ట్రైనర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్





కదిరి, కదిలించే వార్త,మే 20:
కదిరి రూరల్ మండలం నడింపల్లి గ్రామం వద్ద జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. వారికి అందుతున్న వేతనాలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిబంధనల ప్రకారం కూలీలందరికీ పనులు కల్పించడంతో పాటు ఉపాధి హామీ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఎల్.డి.ఓ వెంకటరత్నం, ఎం.పి.డి.ఓ పోలప్ప, తహసీల్దార్ రెడ్డి శేఖర్, డిప్యూటీ ఎం.పి.డి.ఓ ఇబ్రహీం, పి.డి.ఓ మస్తాన్ మరియు స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు.

# కాలసముద్రం పంచాయతీలో శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్






కదిరి, కదిలించే వార్త, మే 20:
శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గారు బుధవారం కాలసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. నడిమిపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ, తడి-పొడి చెత్త విభజన, ప్లాస్టిక్ సేకరణ తదితర శానిటేషన్ కార్యక్రమాలను ఆయన స్వయంగా గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు.స్వచ్ఛ రథం ద్వారా గృహాల్లోని ప్లాస్టిక్, ఇనుము, గాజు, అట్టలు వంటి వ్యర్థాలను విక్రయించి, అందుకు ప్రతిగా నిత్యావసర వస్తువులను పొందుతున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్ ఈ ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్వచ్ఛ పథంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న వ్యర్థాల తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.డి.ఓ వెంకటరత్నం, ఎం.పి.డి.ఓ పోలప్ప, తహసీల్దార్ రెడ్డి శేఖర్, డిప్యూటీ ఎం.పి.డి.ఓ ఇబ్రహీం, పి.డి.ఓ మస్తాన్ మరియు స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710